నేటి దినపత్రిక
సూర్య
తూర్పు గోదావరి
గురువారం | జనవరి 24, 2019 | పేజీలు 8

# ఎకోశాక్ ఆధ్వర్యంలో 27న పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మేజర్‌న్యూస్, కాకినాడ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో ఇంజనీరింగ్ కాలేజ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ కాకినాడ (ఎకోశాక్) ఆధ్వర్యంలో నిర్వహించే పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఈనెల 27వ తేదీ నాల్గవ ఆదివారం నాడు నిర్వహించనున్నట్లు ఎకోశాక్ జనరల్ సెక్రటరీ, గౌరవ అధ్యక్షులు మరియు యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ॥ పి.సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెఎన్‌టి యుకె పూర్వ విద్యార్థి మరియు ఉపకులపతి ప్రొ॥ఎం.రామలింగరాజు హాజరవుతారన్నారు. పూర్వ విద్యార్థులు మరియు అధ్యాపకులు తమ కుటుంబసభ్యులతో కలిసి ఈ నెల 27వ తేదీ ఉదయం అలూమ్ని ఆడిటోరియంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ప్రొ॥ పి.సుబ్బారావు కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎకోశాక్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.